జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948
జ్యోతి
శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక
హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 81 ॥ ఆదివారం ॥ 16-8-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-





# భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు.

అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం 2
సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం
యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే



2

చేర్యాల నకాశీ కళ జానపద వారసత్వానికి

## ప్రత్యేక గుర్తింపు

గవర్నర్ శివప్రతాప్ శుక్లా



ప్రభుత్వంపై రాజగోపాల్ రెడ్డి అవినీతి ఆరోపణలకు కేటీఆర్ మద్దతు

2



# చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

**దేశంకోసం త్యాగం చేసిన వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక**

**జెండా అవిష్కరించి...ప్రసంగించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,ఆగస్ట్15: మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై తరువాయి 2 వ పేజీలో..





# తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## గోల్కొండలో జాతీయ పతాకావిష్కరణ

**ప్రజా పాలన విజయాలను వివరించిన ముఖ్యమంత్రి.. సంక్షేమం అభివృద్ధితో ముందుకు తెలంగాణ**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత రెండున్నరేళ్ల ప్రజా పాలనలో తెలంగాణ పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేశామని, భవిష్యత్ తెలంగాణ నిర్మాణాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాల్లో ప్రజలు, ఉద్యోగులు, అధికారులు భాగస్వాములని చెబుతూ రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం కీలకమన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 15

గత 32 నెలల కాలంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పెట్టుబడుల ఆకర్షణ వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది దేశ సగటు కంటే దాదాపు 91 శాతం అధికమని వెల్లడించారు. భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి "తెలంగాణ రైజింగ్-2047" అనే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆధునిక తరువాయి 2 వ పేజీలో..



# ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్

**కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్**

బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

కాకినాడ,ఆగస్ట్15: కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు.వికసిత్ భారత్ సంకల్పంలో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర తరువాయి 2 వ పేజీలో..




# అధికారం కోసం కాదు.. ప్రజల కోసమే మా ప్రభుత్వం

**ఉప ముఖ్యమంత్రి విక్రమార్క భట్టి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని చెలాయించడానికి లేదా వ్యక్తుల స్వప్రయోజనాల కోసం పనిచేయడం లేదని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. 2

# నేటి రాశి ఫలాలు

మేషం: సమాజంలో ప్రముఖులతో చర్చలకు అనుకూలమైన రోజు. వృత్తి వ్యాపారాలలో తీసుకున్న నిర్ణయాలు అనుకూలంగా సాగుతాయి. ఆలోచనలు అనుకూలంగా సాగుతాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూ సంబంధిత క్రయ విక్రయాలు లాభిస్తాయి. ఉద్యోగమున సమస్యలు అధిగమిస్తారు.

వృషభం: చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రయాణాలలో ఆకస్మిక మార్పులు తప్పవు. ఆరోగ్య విషయంలో కొంత శ్రద్ధ అవసరం. ఆకస్మిక ధనవ్యయ సూచనలు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వృత్తి, ఉద్యోగాలు అంతగా రాణించవు. వ్యాపారమున కీలక సమయంలో నిర్ణయాలు తీసుకోలేరు.

మిధునం: ఆర్థిక ఇబ్బందులు బాధిస్తాయి. దీర్ఘకాలిక ఋణ ఒత్తిడి అధికమవుతుంది. కుటుంబ బాధ్యతలు మరింత చికాకు పరుస్తాయి. బంధుమిత్రులతో చిన్నపాటి వివాదాలు తప్పవు. నిరుద్యోగులకు నిరుత్సాహ వాతావరణం ఉంటుంది. ఉద్యోగమున కొంత గందరగోళ పరిస్థితులు ఉంటాయి. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

కర్కాటకం: బంధు మిత్రుల సమాగమం ఆనందం కలిగిస్తుంది. ముఖ్యమైన పనులలో అవరోధాలు కలిగిన అధిగమించి ముందుకు సాగుతారు. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు లాభిస్తాయి. కుటుంబ సభ్యుల ఆదరణ పెరుగుతుంది. ఉద్యోగమున ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

సింహం: కీలక సమయంలో బంధు మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో పరిస్థితులు అనుకూలంగా మారుతాయి. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగాలలో అనుకూలత పెరుగుతుంది.

కన్య: దీర్ఘకాలిక ఋణబాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. కుటుంబమున అవసరానికి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. చేపట్టిన వ్యవహారాలు అనుకూలంగా సాగుతాయి. వ్యాపారమునకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగాలలో అధికారుల అనుగ్రహం కలుగుతుంది.

తుల: ఋణ దాతల నుండి ఒత్తిడి పెరుగుతుంది. మానసిక సమస్యలు చికాకు పరుస్తాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. ముఖ్యమైన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. వ్యాపార, ఉద్యోగాలలో ఊహించని సమస్యలు ఎదురవుతాయి.


వృశ్చికం: చేపట్టిన పనులు శ్రమాధిక్యతతో కానీ పూర్తి కావు. ఆత్మ విశ్వాసంతో వివాదాల నుంచి బయటపడతారు. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వ్యాపారాలలో ఇబ్బందులు ఎదురైనా అధిగమించి లాభాలు అందుకుంటారు. ఉద్యోగమున ధైర్యముగా నిర్ణయాలు చేస్తారు. ఆదాయం బాగుంటుంది.

ధనస్సు: ఇతరుల వ్యవహారాలలో తలదూర్చడం మంచిది కాదు. మీ ఆలోచనలు కుటుంబ సభ్యులకు నచ్చే విధంగా ఉండవు. చేపట్టిన పనులు మధ్యలో నిలిపివేస్తారు. ఆర్థిక పరంగా ఇబ్బందులు మరింత బాధిస్తాయి. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగ వాతావరణం సమస్యాత్మకంగా ఉంటాయి.

మకరం: చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దాయాదులతో భూ సంబంధిత వివాదాలు కొలిక్కి వస్తాయి. బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటారు. ఉద్యోగమున వివాదాలు పరిష్కరించుకుంటారు. వృత్తి వ్యాపారాలలో ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభం: చేపట్టిన పనులు నత్తనడకన సాగుతాయి. వృధా ఖర్చుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. వ్యాపారమున భాగస్తులతో చిన్నపాటి వివాదాలు తప్పవు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగమున అధికారులతో వివాదాలు కలిగే సూచనలున్నవి.

మీనం: అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొన్ని వ్యవహారాలలో ఇతరుల సహాయ సహకారాలు అందుతాయి. ధనదాయం బాగుంటుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. సంతాన విద్యా విషయాల పట్ల సంతృప్తికరంగా సాగుతాయి.



# భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

**అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం**

**ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు**

**ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే**

న్యూఢిల్లీ,ఆగస్ట్15: భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు.

దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు.

# తెలంగాణ పునర్నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసినట్లు పేర్కొన్నారు. రైతు సంక్షేమం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు రాజీపడబోమని స్పష్టం చేశారు. తుమ్మడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సామాజిక భద్రతా పింఛన్లు వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మందికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

విద్య, ఉపాధి, వైద్య రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా ముఖ్యమంత్రి వివరించారు. గత 32 నెలల్లో ప్రభుత్వ శాఖల్లో 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని తెలిపారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, డీఎస్సీ నియామకాలను విజయవంతంగా పూర్తి చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు. గోషామహల్‌లో రెండువేల పడకల నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగ ల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పలు కొత్త వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, పారా మెడికల్ సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు. డ్రగ్స్, ఆహార కల్తీ నియంత్రణ కోసం ప్రత్యేకంగా "టీజీ సేఫ్" వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతోందని, అందుకే ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయ ని, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12 లక్షలకు పైగా పెరిగాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో 355 కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు కార్యకలా పాలు నిర్వహిస్తున్నాయని, కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీ వన ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మార్చబోతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు లక్ష్యాలను సమాంతరంగా సాధిస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి రేవంత్ తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో స్పష్టం చేశారు.

## ప్రభుత్వంపై రాజగోపాల్ రెడ్డి అవినీతి ఆరోపణలకు కేటీఆర్ మద్దతు

హైదరాబాద్, ఆగస్టు 15 (మన దీపం): తెలంగాణలో అవినీతి, అక్రమాల తీవ్రతను ఇప్పుడు ప్రతిపక్షాలే కాకుండా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే బహిరంగంగా బయటపెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం తెలంగాణ భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ నాయకులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వం, ప్రభుత్వంలోని సీనియర్ నాయకత్వంపై అవినీతి ఆరోపణలు చేయాల్సిన పరిస్థితి రావడం తెలంగాణలో పాలన ఎంతగా దిగజారిందో తెలియజేస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు ప్రతిపక్షాలు చేసిన అవినీతి, అక్రమాల ఆరోపణలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ విమర్శలుగా కొట్టిపారేసిందని, ఇప్పుడు అవే ఆరోపణలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చేస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రభుత్వ అత్యున్నత నాయకత్వంపైనే బహిరంగంగా అవినీతి ఆరోపణలు చేయడం సాధారణ పరిణామం కాదని, రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో ఇది తెలియజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి అధికార పార్టీ ప్రజాప్రతి నిధుల వ్యాఖ్యలే సరిపోతాయని అన్నారు.

## చేర్యాల నకాశీ కళ జానపద వారసత్వానికి ప్రత్యేక గుర్తింపుగవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, ఆగస్టు 15 (మన దీపం): తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సంప్రదాయ జానపద కళారూపమైన చేర్యాల నకాశీ చిత్రకళ గొప్ప కళా వారసత్వమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రశంసించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో నిర్వహించనున్న 'ఎట్ హోమ్' కార్యక్రమంలో శతాబ్దాల నాటి జానపద కళా సంప్రదాయానికి ప్రతీకలైన నకాశీ మాస్కులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా లోక్‌భవన్‌లో ప్రదర్శించిన నకాశీ మాస్కులను పరిశీలించారు. వాటి సూక్ష్మ కళానైపుణ్యం, ప్రత్యేకతలను చూసి గవర్నర్ ఆకర్షితులయ్యారు. సంప్రదాయ కళను పరిరక్షించి ప్రోత్సహిస్తున్న నకాశీ కళాకారుడు దనాలకోట రాకేష్‌ను అభినందించారు. నకాశీ కళ ప్రత్యేకతలు, మాస్కుల తయారీ విధానం, ఈ కళతో ముడిపడిన సంప్రదాయ విజ్ఞానం గురించి రాకేష్ గవర్నర్ దంపతులకు వివరించారు. ప్రముఖ నకాశీ కళాకారుడు, తన తండ్రి దనాలకోట వైకుంఠం వద్ద ఈ కళను నేర్చుకున్నట్లు తెలిపారు.చేర్యాల నకాశీ కళకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో తన తండ్రి వైకుంఠం విశేషంగా కృషి చేశారని చెప్పారు. 2024లో ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చేర్యాలకు చెందిన దనాలకోట వైకుంఠం ప్రతిభను, నకాశీ సంప్రదాయ పరిరక్షణకు ఆయన చేసిన దశాబ్దాల కృషిని ప్రత్యేకంగా ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు. దీంతో శతాబ్దాల నాటి ఈ కళా వారసత్వం దేశవ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువైందన్నారు.

## ప్రజల కోసమే మా ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 15 (మన దీపం): ప్రజా కేంద్రిత పాలనకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షే మ కార్యక్రమాలను అమలు చేస్తు న్నామని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదు లు వేస్తోందన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతో మాత్ర మే కాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా దేశ ప్రజలందరూ జరుపుకొనే గొప్ప జాతీయ పండుగ స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తూ ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకోగలిగారని పేర్కొన్నారు.

## చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

మొదటి పేజీ తరువాయి

జాతీయ జెండాను ఎగుర వేశారు.ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్య్ర వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర–2047 థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. రాజధానిలో జరుగుతోన్న 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సమీక్షించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్య్ర సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్య్రమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది.

## ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్

మొదటి పేజీ తరువాయి

సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్వేత

సంపాదకీయం

ఆదివారం 16-8-2026

# హుందాతనం కోల్పోతున్న రాహుల్!

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి.

పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్దనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు.

వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

# దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

**ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం**

**ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం**

**సప్తధార సందేశం ఇచ్చిన మోడీ**



న్యూఢిల్లీ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): భారతదేశ 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్స్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6జి సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు. ఈ సప్తధార సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, 2047 నాటికి దేశాన్ని సంపూర్ణ స్వయంసమృద్ధి కలిగిన వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

**వరుసగా 13వసారి జెండా ఆవిష్కరణ**

న్యూఢిల్లీ,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజధాని ఢిల్లీలో ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఈ వేడుకల్లో ఆలపించారు. అనంతరం జాతీయ గీతం 'జనగణమన'ను ఆలపించారు. ఆ సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న జెండాను మోసుకెళ్లాయి. 'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని

**అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా ఇకపై చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు.**

స్వాతంత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ సంస్థ గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఇది భారతీయ వస్త్ర కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వైవిధ్యాన్ని చాటిచెబుతోంది. 22 విభిన్న ప్రాంతీయ వస్త్ర సంప్రదాయాలను తెలియజేసే డిజైన్‌లు అందులో కనిపిస్తున్నాయి. చేతితో నేసిన ఈ వస్త్రాల డూడుల్ దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులు, రైతులు, బ్లాక్-ప్రింటర్ల సామూహిక శ్రమను ప్రతిబింబిస్తోంది. జెండా ఎగురవేయడానికి ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రకోట వద్ద గౌరవవందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలు ప్రారంభమైన సమయంలో వాయుసేన పూలవర్షం కురిపించింది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మోదీ జెండా ఎగురవేయడం ఇది 13వసారి కావడం విశేషం. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు మనమంతా 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ప్రతి హృదయంలో 'వందేమాతరం' ధ్వనిస్తోంది. ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది. కొత్త తీర్మానాలతో సరికొత్త ఉత్సాహంతో దేశం ముందుకు సాగుతోంది. గతంలో ఐదు బలహీన దేశాల జాబితాలో ఉన్న భారత్.. 12 ఏళ్ల తర్వాత ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా మారింది' అని మోదీ అన్నారు.




స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్లకూరు మండలంలోని పలు కార్యాలయాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో జండా వందన కార్యక్రమం

చిల్లకూరు, 15 ఆగష్టు: 80వ స్వాతంత్ర దినోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జండా వందనం సమర్పించిన తెలుగుదేశం పార్టీ చిల్లకూరు మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిక్కవరం మాజీ సర్పంచ్ బొమ్మిళ త్రివిక్రమ్, పిఎసిఎస్ సీఈవో రాజినేని రామానాయుడు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెబ్బేరు ఆగస్టు15: దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పెబ్బేరు మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఎమ్మార్ో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, మార్కెట్ యార్డ్, ప్రెస్ క్లబ్ తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. కొన్ని పాఠశాలల్లో క్రీడా పోటీలు, వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత విద్య, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎస్ ఎస్ సి లో మెరిసిన కేజీబీవీ బాలికలకు నగదు బహుమతులు

పెబ్బేరు, ఆగస్టు15(డీప్ పల్స్ ) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పీఎం శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-2026 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు అంకిత, రేఖ, శ్రావణిలకు శనివారం నగదు బహుమతులు అందజేశారు. పెబ్బేరు ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ ఆనంద్, ధూపం రంగస్వామి సంయుక్తంగా బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థినుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని దాతలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి పద్మ మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించిన దాతలకు పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదాములు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం వల్ల మా విద్యార్థినులు మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.





# విజయవాడలో పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలు ప్రదర్శన**

**అందరినీ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేష్**

విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విద్య, ఐటీ శాఖల మంత్రి హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా పోలీస్, హోంగార్డ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, గర్ల్స్, జీఎన్ ఎమ్, యూత్ రెడ్ క్రాస్, మై భారత్, యూత్ బ్రెం బ్యాంక్ కంటిజెంట్ మంత్రి నారా లోకేష్ కు గౌరవ వందనం సమర్పించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

అనంతరం రాష్ట్ర ప్రగతిని సూచిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు.



శ్రీకనకదుర్గ అమ్మవారి శకటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శకటం, పంచాయతీ రాజ్ శాఖ శకటం, గ్రామీణాభివృద్ధి శకటం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ- జలవనరుల శాఖ శకటం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటం, వ్యవసాయ శాఖ శకటం, పశుసంవర్ధక, ఉద్యానశాఖ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం శకటం, పౌరసరఫరాల శాఖ శకటం, పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష శకటం, వైద్య, ఆరోగ్యశాఖ శకటం, రవాణశాఖ శకటం, పరిశ్రమల శాఖ శకటం, అటవీశాఖ శకటం, విజయవాడ నగరపాలక సంస్థ శకటం, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా శకటం ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ అలరించాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి మంత్రి నారా లోకేష్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.




**ముష్వన్నెల జెండా మన ఆత్మ గౌరవం**

అహింస ఆయుధంగా స్వాతంత్ర్యం సాధించింది మహాత్మా గాంధీ. కత్తిపట్టి స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీర మహిళ రాణీ ఝాన్సీ లక్ష్మీభాయ్. నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ యువత దేశం కోసం పోరాడేలా చేసింది నేతాజీ సుభాష్ చంద్రబోస్. కోట్లాది మంది పోరాటం మన స్వేచ్ఛ. లక్షలాది మంది త్యాగం మన స్వాతంత్ర్యం. ఎన్టీఆర్ జిల్లా స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం. ఉమ్మడి కృష్ణా జిల్లాకి చెందిన పింగళి వెంకయ్య గారు రూపొందించిన జాతీయ జెండానే ఎగురవేయడం నాకు దక్కిన గౌరవం. బ్రిటీష్ వాళ్ల తుపాకీకి ఎదురు నిలబడిన ధైర్యం పేరు టంగుటూరి ప్రకాశం పంతులు. రంపా రెబలియన్ పేరుతో బ్రిటీష్ వాళ్లకు నిద్ర లేకుండా చేసింది మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. ఆగష్టు 15 కేవలం ఒక తేదీ కాదు.. మన చరిత్రను గుర్తుచేసే రోజు. మన భవిష్యత్ నిర్మించిన రోజు. మూడు రంగుల జెండా మన ఆత్మగౌరవం.

**విద్య, కళలకు రాజధాని మన విజయవాడ**

బెజవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉంటే మనకి కొండంత బలం. ఈ జిల్లాకి ప్రకృతి ఇచ్చిన గొప్ప వరం కృష్ణా నది. మన సాగు, తాగునీటికి వరం ప్రకాశం బ్యారేజీ. మన బెజవాడ విద్య, కళలకు నిజమైన రాజధాని. ఉండవల్లి గుహలు మన చరిత్ర. కొండపల్లి బొమ్మలు మన కళ. గడిచిన రెండేళ్లు నేను గుంటూరు జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాను. కానీ ఈ సంవత్సరం మీ అందరికీ అన్నగారు.. నాకు మాత్రమే తాతగారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు పేరు మీద ఉన్న ఎన్టీఆర్ జిల్లా వేడుకల్లో పాల్గొనడం నాకు దక్కిన అరుదైన గౌరవం.

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం**

నేను విద్యాశాఖ మంత్రిని అయినప్పుడు ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని చెప్పాను. రెండేళ్లు కష్టపడ్డాను. ఇప్పుడు గర్వంగా చెబుతున్నా.. ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి చేరారు. కరిక్యులమ్ మార్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ గారి పేరుతో మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నాం. పాఠశాలల్లో రాజకీయాలకు తావులేకుండా చేశాం. పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పాఠశాలల వరకు ఎక్కడా నా ఫోటో లేదు, సీఎం గారి ఫోటో లేదు. దేశ చరిత్రలో మొదటిసారి పదో తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫోటోలతో ప్రకటన ఇచ్చాం. చాగంటి కోటేశ్వరరావు గారిని సలహాదారుగా నియమించి విలువలు నేర్పిస్తున్నాం. మహిళలను గౌరవించడం నేర్పిస్తున్నాం. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పిన ఒక మాట గుర్తొచ్చింది. అమ్మకు చెప్పలేని పని ఏమీ చేయొద్దు అని. వినడానికి సింపుల్.. కానీ చాలా పవర్ ఫుల్. మహిళలను గౌరవిస్తేనే సమాజం బాగుంటుందని బలంగా నమ్ముతాను.

**యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం**

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత నాకు ఇస్తే.. దేశ తలరాతను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఇప్పుడు నేను అదే ఫాలో అవుతున్నా. నాలుగేళ్లు ఇంజనీరింగ్ చేస్తే ఉద్యోగం రాదు. నాలుగు నెలలు అమీర్ పేటలో కోచింగ్ తీసుకుంటే ఉద్యోగం వస్తుంది. అదే స్కిల్ గ్యాప్. అందుకే నేను పరిశ్రమలు-కాలేజీలను అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలు మన ఐటీఐలను అడాప్ట్ చేసుకుని వాళ్లకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఉద్యోగాలు వెంటనే వస్తాయి. అలానే ఉన్నత విద్యను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. కరిక్యులమ్ మార్చాం. ఇన్నేళ్లుగా లేని ప్రొఫెసర్ రిక్రూట్ మెంట్ చేస్తున్నాం.

**నమో ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి**

కేంద్ర ప్రభుత్వం, మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు మనం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టం చేశారు. ఇక మనం అడ్రస్ లేనివాళ్లం కాదు.. మన కేరాఫ్ అడ్రస్ అమరావతి. ప్రజారాజధాని అమరావతి నిర్మాణం కోసం నిధులు ఇచ్చారు. పోలవరం పూర్తిచేయడానికి నిధులు ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ కాపాడటం కోసం స్పెషల్ ప్యాకేజీ ఇచ్చారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుచేశారు.

**మన బ్రాండ్ సీబీఎన్ గారు**

స్వాతంత్ర్య దినోత్సవం రోజు మన రాష్ట్ర చరిత్ర గురించి కూడా మాట్లాడుకోవాలి. 1953కి ముందు మనం మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉన్నాం. అప్పుడు మన రాజధాని చెన్నై. పొట్టి శ్రీరాములు గారు 58 రోజులు ఆమరణ దీక్ష చేసిన తర్వాత అక్టోబర్ 1, 1953న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అప్పుడు మన రాజధాని కర్నూలు. 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అప్పుడు మన రాజధాని హైదరాబాద్. 2014లో అశాస్త్రీయంగా రాష్ట్ర విభజన జరిగింది. కట్టుబట్టలతో మన ప్రయాణం ప్రారంభించాం. ముఖ్యమంత్రి గారు కూర్చోడానికి కనీసం కుర్చీ లేదు. రాజధాని లేదు. జీరో నుంచి ప్రయాణం మొదలుపెట్టాం. ఆ రోజు మనకున్న ధైర్యం ఒక్కటే.. మన బ్రాండ్ సీబీఎన్. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని గాడిలో పెట్టారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతిని ఇచ్చాం. కియా, హీరో మోటార్స్, అపోలో టైర్స్ లాంటి సంస్థలను ఏపీకి తీసుకొచ్చాం.

**సీబీఎన్ స్పీడ్ అందుకోలేం**

2024లో ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. అప్పటి నుంచి మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాష్ట్రం కోసం కష్టపడుతున్నారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల కుర్రాళ్లు, ఏడాది వయసున్న బాబు ఉన్నారని నేను సరదాగా అంటాను. ఆయన స్పీడ్ అందుకోవడం ఎవరివల్లా కాదు.










# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం

**ఏపస్సార్ ఎయిర్పోర్ట్ ద్వారా ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మారుతుంది**

**ఎంఎస్ఎంఈల ద్వారా ఉపాధి**

**రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**పతాకవిష్కరణ చేసిన శ్రీనివాస్**

**ఆదర్శ జిల్లాగా నిలబెడదామని మంత్రి పిలుపు**

విజయనగరం, ఆగస్టు 15:
నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, దేశభక్తిని చాటేవిధంగా స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్.ఆర్.ఐ. సాధికారత సంబంధాల శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంటరాగా ప్రత్యేక వాహనంలో పెరేడ్ పరిశీలన చేశారు.

జిల్లా ప్రజలనుద్దేశించి తమ సందేశాన్ని వినిపిస్తూ, మన జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెడదామని పిలుపునిచ్చారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మారుతుందని పేర్కొన్నారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణను అమలుచేస్తున్నామని అన్నారు. విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషిని, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను, కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

### వేడుకల ముఖ్యాంశాలు:

ఉదయం 8:59 గంటలకు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి వేదిక వద్దకు చేరుకోగా, 9:03 గంటలకు ముఖ్య అతిథి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు సభా ప్రాంగణానికి విచ్చేశారు.

9:04 గంటలకు వందేమాతరం పూర్తి గేయ గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం గౌరవ మంత్రి చే జాతీయ పతాకావిష్కరణ, పోలీసు బలగాల నుంచి గౌరవ వందన స్వీకరణ కార్యక్రమాలు జరిగాయి.

అనంతరం మంత్రి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశం వినిపించారు. డాగ్ షో తిలకించి, శిక్షకులు ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. ప్రముఖులు, అధికారులు అతిధుల వద్దకు వెళ్ళి కృతజ్ఞతలు తెలిపారు.

### సాంస్కృతిక ప్రదర్శనలు:

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'గోపాల గోపాల', 'వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి నృత్యం', 'ఆపరేషన్ సిందూర్', 'సటే బజే మేరా హిందూస్తాన్', 'నమో నమో భారత్ మాతే' వంటి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.

### ప్రగతి శకటాల ప్రదర్శన:

కార్యక్రమంలో భాగంగా ఉదయం 10:20 గంటలకు ప్రభుత్వ వివిధ శాఖల ప్రగతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సదర్భంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చేసిన ప్రదర్శన ప్రజలను చైతన్య పరిచింది.

### ప్రశంసా పత్రాల పంపిణీ

వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ముందుగా వివిధ సేవా పతకాలను సాధించిన జిల్లా పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.

### స్టాల్స్ సందర్శన

వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రితో బాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శించారు. లబ్ధిదారులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.

అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు కావాలి గ్రీష్మ, గాదె శ్రీనివాసుల నాయుడు, డాక్టర్ సురేష్ బాబు, మార్క్ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు, జేసి సేధు మాధవన్, ఏఎస్పీ సౌమ్యలత, డియార్వో సిహెచ్ సత్తిబాబు,

జిల్లా అధికార యంత్రాంగం, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం జి బి ఆర్ ట్రస్ట్ సేవలు

కామవరపుకోట,ఆగస్టు 15ు: గుడూరు శాంతిభూషణ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రత్నగిరిలోని ట్రస్ట్ నిర్మాణ ప్రదేశంలో శుక్రవారం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు, వారి తల్లిదండ్రులు మరియు ట్రస్ట్ సభ్యులతో 'నెస్ట్' ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గుడూరు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల భద్రత, వారి సమగ్ర వికాసం కోసం 'నెస్ట్' ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పిల్లలకు నివాస సదుపాయాలతో పాటు ఉదయం వేళల్లో థెరపీ, విద్య, మరియు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన వృత్తి విద్య శిక్షణలు అందించడం జరుగుతుంది అని వివరించారు. గుడూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గుడూరు సత్యనారాయణ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రేమ, సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ బృహత్తర ప్రాజెక్ట్‌కు తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి, మాజీ లయన్స్ ప్రతినిధి డాక్టర్ చంద్రశేఖర్, స్పెషల్ ఒలింపిక్స్ భారత్ రాష్ట్ర స్పోర్ట్స్ ఎక్స్ పర్ట్ సి.రాజశేఖర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను అభినందించారు.కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి నల్లూరి. బాబ్జీ , సెక్రటరీ బి. ఝాన్సీలక్ష్మి, సభ్యులు రవికుమార్ మార్ల, రత్నాకర్, రమేష్ చంద్రబాబు, పి.ఎమ్.ఎస్. రావు మరియు ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# సమష్టి కృషితో జిల్లాను నెం.1గా నిలుపుదాం

**మహనీయుల స్ఫూర్తితో**

**మరింత అభివృద్ధి వైపు అడుగులేద్దాం**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఆశయాలకు అనుగుణంగా కృషిచేద్దాంలి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్‌టీఆర్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రతిఒక్కరూ సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం మనకు కేవలం హక్కులను మాత్రమే కాకుండా బాధ్యతలను కూడా అందించిందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. వికసిత్ భారత్--2047 లక్ష్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర--2047 విజన్‌కు అనుగుణంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకమైన సేవలు అందించడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతులు, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన తదితర రంగాల కీలక ప్రగతి సూచికల్లో మంచి పురోగతి సాధించామని.. ఈ స్ఫూర్తితో మరింత పురోగతికి కలిసికట్లుగా కృషిచేద్దామన్నారు. నా సంకల్పం... నా దేశం కోసం.. స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిస్తూ మరోసారి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి అందరం కలిసి కృషి చేద్దామని కలెక్టర్ లక్ష్మీశ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్షలాది మంది త్యాగం మన స్వాతంత్ర్యం

**ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతోంది**

**విజయవాడ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

విజయవాడ: కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరం కలిసి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన బూనుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు దేశం అంతా ఒక్కటే పండుగ. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అందరూ కలిసి జరుపుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. ఈ రోజు దేశం మొత్తం జాతీయ జెండా గర్వంగా ఎగురుతుంది. ఆ జెండా మనందరి గుండె చప్పుడు. జెండా పండుగ నాకు ఒక పర్సనల్ ఎమోషన్. ఇక్కడ విద్యార్థులను చూసిన తర్వాత నా స్కూల్ డేస్ గుర్తొచ్చాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అనగానే స్కూల్ లో హడావుడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి క్లాస్ రూమ్స్, స్కూల్ ని డెకరేట్ చేసేవాళ్లం. స్కూల్ లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి స్టడీ చేసేవాళ్లం. ఫైనల్ గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. జనగణమన అంటూ జాతీయ గీతం పాడుతూ.. జాతీయ జెండా ఎగరడం చూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. ఆ మూమెంట్ ఈ రోజు మళ్లీ నాకు గుర్తొచ్చింది. మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనే కాదు.. ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతుంది.



# ప్రజా సమాచార సేవలో ప్రతిభకు పురస్కారం...

## మంత్రివర్యులు నారా లోకేశ్ చేతులుమీదుగా ముగ్గురికి ప్రశంసా పత్రాలు

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతతో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, విశ్రాంత అధికారికి ప్రశంసా పత్రాలు లభించాయి. విజయవాడలో శనివారం మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన  స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చేతులు మీదుగా డివిజనల్ పీఆర్‌వో కె.రవి, అసిస్టెంట్ ఇంజనీర్ కె.ధనుంజయ రాజు, ఏపీఎస్ (రిటైర్డ్) వి.వి.ప్రసాద్‌లకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రముఖుల పర్యటనలతో పాటు వివిధ కార్యక్రమాలకు సంబంధించి పత్రికా ప్రకటనల రూపకల్పన, ప్రభుత్వ కార్యక్రమాలు--అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని మీడియాకు సమర్థవంతంగా చేరవేయడంలో ఉత్తమ పనితీరు కనబరిచిన డివిజనల్ పీఆర్‌వో కె.రవికి ప్రశంసా పత్రం అందజేశారు. అలాగే పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్న కె.ధనుంజయ రాజుకు, మీడియా కోఆర్డినేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన వి.వి. ప్రసాద్‌కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న అధికారులు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలతో సత్కరించడం మరింత బాధ్యతతో పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.























# ఒంటిపై జాతీయ జెండాతో 'రణబాలి'

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాను నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి దేశభక్తి ఉట్టిపడేలా ఉన్న ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. మన పూర్వీకులు స్వాతంత్ర్యం కోసం ఎంతగా పోరాడారో గుర్తుంచుకోవాలని, స్వేచ్ఛ కోసం చెల్లించిన మూల్యాన్ని ఎప్పటికీ మరువొద్దని ఆయన పిలుపునిచ్చారు. "ఇది మనందరికీ గొప్ప పండుగ రోజు. మన పూర్వీకులు స్వాతంత్ర్యం కోసం ఎంత కష్టపడ్డారో, మనం ఎంత దూరం ప్రయాణించామో గుర్తుంచుకోవాల్సిన రోజు. స్వేచ్ఛ కోసం చెల్లించిన మూల్యాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. మీ కుటుంబాలకు, దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురండి. నా సోదరులకు, నా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అని విజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



# 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' హోస్ట్‌గా

టాలీవుడ్ కథానాయిక సమంత కొత్త జర్నీ ప్రారంభించనుంది. ఈమధ్యే 'మా ఇంటిబంగారం'తో సూపర్ హిట్ కొట్టిన సామ్.. 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్' షోకు హోస్ట్‌గా వ్యవహరించనుంది. ఈ రియాలిటీ సిరీస్‌ను ఆద్యంతం సమంత నడిపించనుందని శనివారం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ వెల్లడించింది. తమిళ చిత్ర పరిశ్రమలోని పలువురు సెలబ్రిటీలు ఈ వంట పోటీల్లో పాల్గొంటారని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా తెలిపిందీ సంస్థ. 'మా ఇంటి బంగారం' సినిమాలో వంటరాని కోడలి పాత్రలో నటించిన సమంత ఈసారి ఏకంగా మాస్టర్ కుకింగ్ షోకు హోస్ట్‌గా వ్యవహరించనుంది. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్‌కు సంబంధించిన సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ్ షోను అన్నీతానై నడిపంచనుంది స్టార్ హీరోయిన్. ఈ కుకింగ్ షోకు హోస్ట్‌గా సమంతను పరిచయం చేస్తూ శనివారం ప్రోమోను విడుదల చేసింది సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్.



# సూర్యతో సినిమా రిక్వెస్ట్ కాదు డిమాండ్: త్రివిక్రమ్

సూర్య–త్రివిక్రమ్ కాంబినేషన్‌లో గతంలో సినిమా ప్రయత్నం జరిగినా, కథ విషయంలో ఇద్దరికీ సెట్ కాకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదు. తాజాగా త్రివిక్రమ్ మాట్లాడుతూ.. సూర్యకు నచ్చే కథను తాను చెప్పలేకపోయానని, అయితే త్వరలోనే ఆయనతో తప్పకుండా సినిమా చేస్తానని తెలిపారు. తన భార్య సూర్యకు పెద్ద ఫ్యాన్ అని, ఆయనతో సినిమా చేయాలని తనను కోరుతున్నారని చెప్పారు. "అది రిక్వెస్ట్ కాదు.. డిమాండ్" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. అంతేకాదు, సూర్యను కలిసేందుకు తన భార్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌కి వెళ్లి, ఆయనతో ఫొటో కూడా దిగినట్లు త్రివిక్రమ్ వెల్లడించారు.

# బేగంబజార్‌లో పంద్రాగస్టు వేడుకల్లో సోనూసూద్

హైదరాబాద్‌లోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన బేగంబజార్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బేగంబజార్‌లోని 'భగత్ సింగ్ యువ సేన' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన సోనూసూద్, బేగంబజార్ ఛత్రి వద్ద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యువతతో కలిసి నిర్వహించిన భారీ తిరంగ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ సమాజ సేవలో నిరంతరం ముందుండే సోనూసూద్, ఇలాంటి జాతీయ పండుగ వాతావరణంలో తమ మధ్య పాల్గొని యువతలో దేశభక్తి స్ఫూర్తిని నింపడం పట్ల స్థానిక ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.



# బిగ్‌బాస్ 10.. 'దశావతారం' థీమ్

తెలుగు టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్' సరికొత్త హంగులతో పదో సీజన్‌తో సందడి చేసేందుకు సిద్ధమైంది. కింగ్ అక్కినేని నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరించనున్న ఈ సీజన్‌పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈసారి షో మునుపటి కంటే భిన్నంగా, మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతోందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ సీజన్ గురించి నాగార్జున మాట్లాడుతూ, ఇది నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని, వెరైటీ, సర్‌ప్రైజ్‌లు, డ్రామా, సవాళ్లు పదింతలు అధికంగా ఉ




ంటాయని తెలిపారు. ఈ సీజన్‌ను 'దశావతారం'గా అభివర్ణించిన ఆయన, ప్రతి వారం బిగ్‌బాస్ ఒక కొత్త అవతారం ఎత్తుతాడని, ఇది కంటెస్టెంట్లకు ఊహించని మలుపులను ఇస్తుందని అన్నారు. దీనికి తగ్గట్టుగానే "ఆటలో సవాల్ కాదు.. ఆటే సవాల్" అనే కొత్త ట్యాగ్‌లైన్‌ను విడుదల చేశారు. ఈ ట్యాగ్‌లైన్ షో స్వరూపాన్నే మార్చేలా ఉందనిపిస్తోంది. ప్రస్తుతం కంటెస్టెంట్ల ఎంపిక ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కొంతమంది సినీ, టీవీ నటీనటులను నేరుగా ఎంపిక చేయగా, సామాన్య ప్రజల కోసం 'అగ్నిపరీక్ష' పేరుతో ప్రత్యేక ఆడిషన్లు నిర్వహిస్తున్నారు. ఈ అగ్నిపరీక్షకు న్యాయనిర్ణేతలుగా బిగ్‌బాస్ మాజీ కంటెస్టెంట్లు అయిన నవదీప్, బిందు మాధవి, అభిజీత్‌లు వ్యవహరిస్తున్నారు. వీరి పర్యవేక్షణలో సామాన్యుల నుంచి తుది జాబితాను ఖరారు చేయనున్నారు.



# అక్టోబర్ 9న 'కామ్రేడ్ కళ్యాణ్' రిలీజ్

విలక్షణ కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల తేదీని చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 9న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని శ్రీవిష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకున్నారు. "కామ్రేడ్స్! అక్టోబర్ 9న థియేటర్లలో మన 'కామ్రేడ్ కళ్యాణ్'తో 'లాల్ సలాం' చెబుదాం" అంటూ విడుదల తేదీ పోస్టర్‌ను షేర్ చేశారు. జనక్‌రామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి పతాకంపై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. 1992 నాటి ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా కథ సాగనుంది. శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌తో పాటు సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, మలయాళ నటుడు షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమా నుంచి జూన్‌లో విడుదలైన 'ఒరియా పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ గీతాన్ని సిద్ శ్రీరామ్ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు.




# చార్మినార్ దగ్గర గాంధీ.. 'ఫౌజీ' పోస్టర్

ప్రభాస్ సినిమాల్లో మొదటగా రాబోయేది 'ఫౌజీ'. డిసెంబరు 3న థియేటర్లలోకి రానుందని ఇదివరకే ప్రకటించారు. అయితే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్లింప్స్, టీజర్ లాంటిది ఏమైనా ఉంటుందేమోనని అభిమానులు ఆశపడ్డారు. కానీ మూవీ టీమ్ మాత్రం పోస్టర్‌తోనే సరిపెట్టేసింది. ఈ మేరకు దానిని సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ పోస్టర్‌లో చార్మినార్ దగ్గర గాంధీజీ నడుచుకుంటూ వెళ్తుండగా మరోవైపు ఒంటిపై రక్తంతో ప్రభాస్ ఉన్నాడు. కాకపోతే ప్రభాస్ ముఖాన్ని చూపించలేదు. 'స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అంతా సంబరాలు చేసుకున్నారు కానీ దానికంటే ముందు పెద్ద యుద్ధమే జరిగింది. రేపటి కోసం పోరాడిన ప్రతి సైనికుడికి సెల్యూట్' అని ఈ పోస్టర్‌కి క్యాప్షన్ జోడించారు. 'సీతారామం' తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇది. ఇందులో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్. విశాల్ చంద్రశేఖర్ సంగీతమందిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇదో ప్రీరియాడికల్ యాక్షన్ లవ్ స్టోరీ అని పోస్టర్స్ చూస్తుంటే తెలుస్తోంది. అయితే గత ఏడేళ్లుగా ఇన్ స్టాలో డీపీ మార్చని ప్రభాస్.. రీసెంట్‌గానే 'ఫౌజీ' పోస్టర్‌ని డీపీ పెట్టాడు. దీంతో ఈ మూవీ సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉండబోతుందని అభిమానులు అనుకుంటున్నారు.



# అగార్కర్‌కు చెక్?

టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్ పదవీ కాలాన్ని పొడిగించాలా? లేదా వద్దా? అన్న అంశంపై బీసీసీఐ త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోనుంది. అతడి భవితవ్యం తెల్చేందుకు శ్రీలంకతో టెస్టు సిరీస్ ముగిసిన తర్వాత బీసీసీఐ పెద్దలు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అగర్కార్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించకపోతే అతడి స్థానాన్ని భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ భర్తీ చేసే అవకాశముందని 'ది టెలిగ్రాఫ్' తమ కథనంలో వెల్లడించింది. టెలిగ్రాఫ్ రిపోర్ట్ ప్రకారం.. తొలుత అగార్కర్ స్థానంలో లక్ష్మణ్‌ను పరిగణనలోకి తీసుకున్నారని, అయితే ప్రయాణాల భారం కారణంగా చీఫ్ సెలక్టర్ పదవిని చేపట్టడానికి అతడు చూపలేదంట. దీంతో లక్ష్మణ్‌కు 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్' అనే నూతన పదవిని కట్టబెట్టేందుకు బీసీసీఐ సిద్ధమైనట్లు సమాచారం. వాస్తవానికి అగార్కర్ కాంట్రాక్ట్ ఈ ఏడాది జూన్‌తో ముగియాల్సి ఉంది. కానీ భారత క్రికెట్ బోర్డు అతడికి మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. అంతేకాకుండా వన్డే ప్రపంచకప్-2027 వరకు అతడినే కొనసాగించాలని బోర్డు పెద్దలు భావించినట్లు వార్తలు వచ్చాయి. కానీ 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం.. రోహిత్ శర్మ వన్డే భవిష్యత్తు విషయంలో బీసీసీఐకి అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బీసీసీఐ అతడిని తప్పించే యోచనలో ఉందని ప్రచారం జరుగుతోంది.

## మంగళగిరి వేదికగా ఉమెన్స్ ఏపీఎల్

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల క్రికెట్‌ను ప్రోత్సహించే దిశగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కీలక ముందడుగు వేసింది. పురుషుల కోసం విజయవంతంగా నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) తరహాలోనే తొలిసారిగా 'మహిళల ఏపీఎల్' నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 15 నుంచి 26 వరకు మంగళగిరి వేదికగా జరగనుంది. ఈ లీగ్‌లో మొత్తం నాలుగు జట్లు పోటీపడనున్నాయి. ఇప్పటికే జట్ల కోసం బిడ్డింగ్ ప్రక్రియ కూడా పూర్తయిందని కేశినేని చిన్ని తెలిపారు. ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ఒక జట్టును రూ.89 లక్షల అత్యధిక బిడ్‌తో దక్కించుకుంది. మిగిలిన జట్లను కూడా ఇతర సంస్థలు సొంతం చేసుకున్నాయి. ఈ ప్రకటన సందర్భంగా భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొంది. మహిళల కోసం ప్రత్యేకంగా లీగ్ నిర్వహించడంపై ఆమె హర్షం వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో మహిళల క్రికెట్‌కు ఆదరణ బాగా పెరిగిందని, ఈ లీగ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారిణులు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ఇది ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడింది. ప్రస్తుతానికి ప్రతి జట్టు రెండేసి మ్యాచ్‌లు ఆడుతుందని, భవిష్యత్తులో ప్రేక్షకుల ఆదరణను బట్టి జట్ల సంఖ్యను పెంచే ఆలోచన ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ లీగ్‌లో ఆడేందుకు ఇప్పటికే దాదాపు 200 మంది క్రీడాకారిణులు తమ పేర్లను నమోదు చేసుకోవడం విశేషం.

## భారత్ అంటే ప్రేమ: పీటర్సన్



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ భారతీయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపాడు. భారత్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నాడు. "నా భారతీయ స్నేహితులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మీ దేశం అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడి ప్రజలంటే నాకు ఎంతో ఇష్టం. జైహింద్!" అంటూ పోస్ట్ చేశాడు. భారత్‌తో తనకున్న అనుబంధాన్ని మరోసారి గుర్తుచేశాడు. భారత క్రికెట్‌తో పీటర్సన్‌కు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆటగాడిగా ఉన్న సమయంలోనే భారత్‌లో క్రికెట్ ఆడిన కేపీ, ముఖ్యంగా ఐపీఎల్‌లో పాల్గొని భారత క్రికెట్ అభిమానులకు దగ్గరయ్యాడు. ఆ తర్వాత వ్యాఖ్యాతగా, క్రికెట్ విశ్లేషకుడిగా కూడా భారత్‌తో తన అనుబంధాన్ని కొనసాగించాడు. భారతీయుల ఆతిథ్యం, అభిమానాన్ని ఎన్నో సందర్భాల్లో ఆస్వాదించిన పీటర్సన్.. ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షల్లో అదే అభిమానాన్ని చాటుకున్నాడు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలువురు క్రీడాకారులు, క్రికెటర్లు భారత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే పీటర్సన్ సందేశం మాత్రం దేశంపై తనకున్న వ్యక్తిగత అభిమానాన్ని ప్రధానంగా చూపించింది.

## గ్రీన్ అదృష్టవంతుడు

బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో ఆస్ట్రేలియా పోరాడుతోంది. డార్విన్ వేదికగా శనివారం నాటి మూడో రోజు ఆట పూర్తయ్యే సరికి కూడా.. బంగ్లా కంటే వెనుకబడే ఉంది. కాగా రెండు దశాబ్దాల అనంతరం ఆసీస్ గడ్డపై టెస్టు మ్యాచ్ ఆడుతున్న బంగ్లాదేశ్ అదరగొడుతున్న సంగతి తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య కంగారూ జట్టును 198 పరుగులకే పరిమితం చేసిన బంగ్లాదేశ్... తమ మొదటి ఇన్నింగ్స్‌లో 426 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా 228 పరుగుల మేర భారీ ఆధిక్యం సంపాదించింది బంగ్లాదేశ్. ఈ క్రమంలో తొలి రెండు రోజులు ఆధిపత్యం కొనసాగించిన బంగ్లా.. శనివారం నాటి మూడో రోజు ఆటలోనూ జోరు కొనసాగించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో చెలరేగిన బంగ్లా పేసర్ హసన్ మహమూద్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆసీస్‌కు చుక్కలు చూపిస్తున్నాడు. మహమూద్ బౌలింగ్‌లో ఓపెనర్లు ట్రవిస్ హెడ్ (17), జేక్ వెదర్లాండ్ (0) బౌల్డ్ అయ్యారు. మిగతా వారిలో వన్‌డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ 31 పరుగులతో రాణించాడు. అయితే, తైజుల్ ఇస్లాం బౌలింగ్‌లో బౌల్డ్ అయి పెవిలియన్ చేరాడు.





# తొలి రోజు మనదే

**2 వికెట్లకు 288 పరుగులు**

### సెంచరీతో మెరిసిన పడిక్కల్.. 77 పరుగుల వద్ద కేఎల్ రిటైర్డ్ హర్ట్

**శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అద్భుత శతకంతో కదం తొక్కాడు. దాదాపు రెండేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వచ్చిన పడిక్కల్ (131 నాటౌట్), తన కెరీర్‌లో తొలి సెంచరీని నమోదు చేశాడు. అతనికి తోడు వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ (77 రిటైర్డ్ హర్ట్) కూడా రాణించడంతో, శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.**

**వెలుతురు లేమి, వర్షం కారణంగా ఆటను ముందుగానే నిలిపివేసే సమయానికి టీమిండియా 73 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (32), కేఎల్ రాహుల్ శుభారంభం అందించారు.**

జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్, రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, తీవ్రమైన కండరాల నొప్పితో కేఎల్ రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. గాయపడిన సాయి సుదర్శన్ స్థానంలో జట్టులోకి వచ్చిన పడిక్కల్, లభించిన అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. క్రీజును చక్కగా ఉపయోగించుకుంటూ, అద్భుతమైన ఫుట్‌వర్క్‌తో లంక బౌలర్లను ఎదుర్కొన్నాడు. ముఖ్యంగా బ్యాక్ ఫుట్‌పై ఆకట్టుకునే షాట్లు ఆడాడు. 134 బంతుల్లో తన తొలి టెస్ట్ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. 2002లో సౌరవ్ గంగూలీ తర్వాత భారత జట్టులో మూడో స్థానంలో టెస్టు శతకం సాధించిన తొలి ఎడమచేతి వాటం బ్యాటర్‌గా పడిక్కల్ రికార్డు సృష్టించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (16) ఎక్కువసేపు నిలవలేకపోయాడు. స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో అనవసర షాట్‌కు యత్నించి మిడ్-ఆఫ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (27 నాటౌట్) తనదైన శైలిలో దూకుడుగా ఆడాడు. పడిక్కల్‌తో కలిసి అజేయంగా 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వర్షం కారణంగా ఆట కాసేపు నిలిచిపోయినా, బ్యాటర్ల జోరు తగ్గలేదు. అయితే, వెలుతురు మందగించడంతో అంపైర్లు తొలి రోజు ఆటను 17 ఓవర్లు ముందుగానే ముగించారు. పడిక్కల్ 178 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 131 పరుగులు, పంత్ 36 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులతో క్రీజులో ఉన్నారు. రెండో రోజు ఆట 15 నిమిషాలు ముందుగా ప్రారంభం కానుండగా, భారత్ 500 పైచిలుకు స్కోరుపై కన్నేసింది.



# భారత్ శుభారంభం

**హాకీ వరల్డ్ కప్‌లో తొలి విజయం.. వేల్స్‌పై 3-1తో విన్**



పురుషుల హాకీ ప్రపంచ కప్ 2026ను భారత జట్టు విజయంతో ఆరంభించింది. శనివారం వాగెనర్ స్టేడియం వేదికగా పూల్ డి ఆరంభ మ్యాచ్‌లో వేల్స్‌పై 3-1 తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీ సాధించింది. తొలి క్వార్టర్‌లోనే భారత ఆటగాళ్ళు పెనాల్టీ కార్నర్ల రూపంలో లభించిన అవకాశాలను భారత ఆటగాళ్లు చక్కగా వినియోగించుకున్నారు. మనజట్టుకు మొత్తం ఐదు పెనాల్టీ కార్నర్‌లు లభించగా.. మూడింటిని గోల్స్‌గా మార్చింది. తొలి క్వార్టర్‌లో సంజయ్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చెరో రెండు పెనాల్టీ కార్నర్ గోల్స్‌తో భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లారు. రెండో క్వార్టర్‌లో ఇరుజట్లూ ఒక్క గోల్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్‌లోని 43వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ తన రెండో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి 3-0తో జట్టు విజయాన్ని లాంఛనం చేశాడు. మ్యాచ్ 55వ నిమిషంలో వేల్స్ ఆటగాడు శామ్ వెల్ష్ ఓ గోల్ సాధించి తన జట్టు ఖాతా తెరిచాడు. అయినప్పటికే మ్యాచ్ వేల్స్ చేజారిపోయింది. భారత్ తమ రెండో మ్యాచ్‌లో ఆగస్టు 17న ఇంగ్లండ్‌తో తలపడనుంది.

## పంద్రాగస్టునాడు సెంచరీ.. పడిక్కల్ తొలి ఇండియన్



గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత యువ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. కేవలం 134 బంతుల్లో తన తొలి అంతర్జాతీయ సెంచరీ మార్క్‌ను పడిక్కల్ అందుకున్నాడు. ఈ క్రమంలో పడిక్కల్ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) నాడు టెస్ట్ సెంచరీ సాధించిన తొలి భారత బ్యాటర్‌గా అతడు చరిత్ర సృష్టించాడు. పడిక్కల్ కంటే ముందు భారత తరపున ఏ బ్యాటర్ కూడా ఇండిపెండెన్స్ డే రోజు టెస్టుల్లో మూడంకెల స్కోర్‌ను అందుకోలేదు. గతంలో విరాట్ కోహ్లి వెస్టిండీస్‌పై ఆగస్టు 15న వన్డే సెంచరీ చేయగా.. టెస్టు సెంచరీ చేసింది మాత్రం పడిక్కలే కావడం గమనార్హం. అదేవిధంగా 21వ శతాబ్దంలో టీమిండియా తరపున మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి టెస్ట్ సెంచరీ బాదిన రెండో ప్లేయర్‌గా పడిక్కల్ రికార్డులెక్కాడు. పడిక్కల్ కంటే ముందు సౌరవ్ గంగూలీ మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఓవరాల్‌గా భారత్ తరపున నెంబర్ 3 పొజిషన్‌లో టెస్ట్ సెంచరీ సాధించిన ఎడమ చేతి వాటం బ్యాటర్‌గా సలీమ్ దురానీ, బాపూ నాడ్కర్ణి, అజిత్ వాడేకర్, ఏక్‌నాథ్ సోల్కర్, సురీందర్ అమర్‌నాథ్, వినోద్ కాంబ్లీ పడిక్కల్ చేరాడు.

## ఆర్చరీలో భారత్‌కు స్వర్ణం

భారత యువ ఆర్చర్లు అంతర్జాతీయ వేదికపై సత్తా చాటారు. దక్షిణ కొరియాలో జరుగుతున్న రికర్వ్ మహిళల టీమ్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించారు. ప్రాంజల్ థోలియా, ఖుషి కుమావత్, యుక్త శ్రీ కొండపావులూరి (ఆంధ్రప్రదేశ్)తో కూడిన భారత జట్టు ఫైనల్లో ఆతిథ్య దక్షిణ కొరియాను 5-3తో ఓడించి టైటిల్ సొంతం చేసుకుంది. కొరియా గడ్డపైనే ఆ దేశ జట్టును ఓడించడం భారత యువ ఆర్చర్ల విజయాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపింది. క్వాలిఫికేషన్ దశ నుంచి నిలకడగా రాణించిన భారత త్రయం ఫైనల్లోనూ ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొంది.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467